

# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 12 | మే | 2025 | పేజీలు : 15


## కొనుగోలు కేంద్రంలో మొలకెత్తిన ధాన్యం బస్తాలు



- కాంటా పెట్టి 9 రోజులు అయిన తరలించని వైనం
- నెల రోజులుగా పడిగాపులు కాస్తున్న బాధిత రైతులు
- పట్టించుకోని సంబంధిత నిర్వాహకులు,అధికారులు
- కన్నీటి పర్యంతమైన బాధిత కౌలు రైతులు

మరిపెడ,మే 11,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో సేకరించిన ధాన్యాన్ని తరలించడంలో తీవ్ర జాప్యం చోటు చేసుకుంది.నెల రోజులుగా రైతులు

మిగతా 2లో..



## పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు

- పుష్కర పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- గోదావరి వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- ప్రముఖుల రాక సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి
- ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- పనుల పురోగతి పరిశీలన అధికారులకు దిశా నిర్దేశం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ కాళేశ్వరం మే 11 మేజర్ న్యూస్:పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని పుష్కర పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం కాళేశ్వరంలో విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, జ్ఞానతీర్థం, నదిలో భక్తులు స్నానమాచరించే ప్రదేశం, టెంట్ సిటీ తదితర అంశాలను పరిశీలించారు

మిగతా 2లో..

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సొసైటీ చైర్మన్

- ఎలక్ట్రిక్ కాంటాలనే ఉపయోగించాలని హమాలీలకు ఆదేశం
- నగరంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుల తొలగింపు
- సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం సేకరణ
- సూర్య కథనానికి స్పందన

3 లో





2 లో

## తరిగొప్పుల కేజీబీవీలో దొంగల బీభత్సం

## సూర్య కథనానికి స్పందన

- మండలంలోని ప్రైవేటు పాఠశాలలు సమ్మర్ క్లాసెస్ నిర్వహించకూడదు
- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు
- మండల విద్యాధికారి శ్రీధర్

2 లో


కాకతీయ విద్యాలయంలో సమ్మర్ క్లాసెస్

- శుక్రవారం సూర్య దినపత్రికలో ప్రచురితమైన 'కాకతీయ విద్యాలయంలో సమ్మర్ క్లాసెస్' కథనానికి స్పందన
- సూర్య పత్రిక కు ధన్యవాదాలు తెలిపిన డీఎస్ఏ నాయకులు శివ


సూర్య విలేకరులు కావలెను

వరంగల్, హనుమకొండ అర్బన్ పరిధిలో న్యూస్ కంట్రీ బ్యూటర్లుగా పని చేయుటకు అసక్తి కల వారిని ఆహ్వానిస్తున్నాం. స్థానిక సమస్యల పట్ల అవగాహన తెలుగు భాషలో ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు అర్హులు.

వరంగల్ అర్బన్ పరిధిలో...

కార్పొరేషన్, ఎనుమాముల మార్కెట్, న్యూ శాయంపేట, వరంగల్ క్రైమ్, ఖిలావరంగల్, కరీమాబాద్, పోచమ్మమైదాన్

హనుమకొండ అర్బన్ పరిధిలో...

మడికొండ, కె.యు., భీమారం, నయీంనగర్, బాలసముద్రం, సుబేదారి, వేలేరు, హనుమకొండ టౌన్.

ఉమ్మడి జిల్లాలో అడ్వర్టైజ్‌మెంట్ విభాగంలో పని చేయుటకు ఆసక్తి గల వారు కావలెను

బి.పురుషోత్తం
సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్
9885221755

# పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి..

అనతరం టెంట్ సిటీలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి రాక సందర్భంగా బందోబస్తు, పనులు పూర్తి చేసే అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పనులు చాలా నెమ్మదిగా జరుగుతున్నాయని మీరే జవాబు చెప్పాలని అన్నారు. కాళేశ్వరం మొత్తాన్ని విద్యుద్దీకరణతో ముస్తాబు చేయాలని 12 రోజుల పాటు పండుగ వాతావరణం కనిపించాలని సూచించారు. సరస్వతి మాత విగ్రహాన్ని పూలతో అందంగా అలంకరణ చేయాలని తెలిపారు. పిండ ప్రధాన భవనం అసంపూర్తిగా ఉందని దేవాదాయ ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు హారతి కార్యక్రమాన్ని వీక్షించేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులు నదిలోకి స్నానాలకు వెళ్ళడానికి తాత్కాలిక రహదారి ఏర్పాటుతో పాటు క్వియర్ మాట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా వెళ్లకుండా బారికేడ్స్, ప్రమాద హెచ్చరికల బోరడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. నదిలో 50 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు నాటుపడవలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. పుష్కరాల సందర్భంగా మొట్టమొదటిసారిగా కాళేశ్వరంలో టెంట్ సిటి ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమాలు సజావుగా, సక్రమంగా పకడ్బందీగా జరిగేందుకు మినిట్ టు మినిట్ కార్యక్రమం తయారు చేయాలని సూచించారు. హారతి కార్యక్రమం పర్యవేక్షణకు దేవాదాశాఖ నుండి ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవానికి వస్తున్నారని అలాగే తదుపరి రోజుల్లో గవర్నర్, రాష్ట్ర మంత్రులు వచ్చే ఆవకాశం ఉందని పటిష్ట బందోబస్తు






ఏర్పాటు చేయాలని తెలిపారు. మహదేవపూర్ నుండి వీధిదీపాలు ఏర్పాటుతో పాటు డివైడర్లు మధ్యలో స్ట్రిప్ లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు. రహదారులకు మరమ్మత్తులు నిర్వహించాలని ఎక్కడ గుంతలు ఉండొద్దని ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత పాటించాలని నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవని మంత్రి కాంట్రాక్టర్ల ను హెచ్చరించారు. ప్రత్యేక అధికారులు స్థానికంగా ఉండి పనులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు.ఒక్క నిమిషం కూడా కరెంటు పోవద్దని కాటారం, బీరసాగర్ నుండి విద్యుత్ సరఫరా తీసుకోవాలని అన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడితే తదుపరి చర్యలకు ఆరు జనరేటర్ 125 కేవీ జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. దేవాలయం,100 గదుల సత్రంలో జనరేటర్లు ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. భక్తులకు ప్రతి రోజు అన్నదానం చేయాలని మంత్రి స్పష్టం చేశారు. భక్తులు నదిలోకి వెళ్ళే సందర్భంలో ఎండకు కాళ్లు కాలకుండా మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. రంగులు వేసేందుకు ప్రత్యేకంగా జె ఎన్ టి యు నుంచి సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుష్కరాలు దగ్గర పడుతున్న సమయంలో ఎందుకు స్లాబు వేశారని, పని ఎలా అయిపోతుందో చెప్పాలని దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. స్లాబ్ చేయకుండా ఉండాల్సిందని భక్తులు నదిలోకి ఎలా వెళ్తారని అసంతృప్తి వ్యక్తం చేశారు. రవాణా సౌకర్యం కల్పనకు క్యాబ్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ ప్లాన్ ప్రక్కగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ ఖరే, దేవాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణారావు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రంలో మొలకెత్తిన ధాన్యం బస్తాలు

మొదటి పేజీ తరువాయి..



కొనుగోలు కేంద్రంలో పడిగాపులు కాస్తున్నారు. పురుషోత్తమాయగూడెం గ్రామానికి చెందిన కౌలు రైతు గండి వీరభద్రం 14 ఎకరాలు కౌలుకు తీసుకుని యాసంగి వరి పొలం సాగు చేశాడు. తన వరి పొలానికి సంబంధించిన ధాన్యాన్ని నెల రోజుల క్రితం గ్రామంలోని ఐకేపీ కేంద్రానికి తీసుకొచ్చి ఆరబెట్టాడు.ఈ నెల 3వ తారీఖున అంటే 9 రోజుల క్రితం తేమశాతం చూసి 601 బస్తాలను కాంటా పెట్టారు. అప్పటి నుంచి రెండు లారీలు.ఓ డీసీఎం వాహనాల్లో ధాన్యం తరలించినప్పటికి సదరు రైతు కాంటా పెట్టిన ధాన్యం బస్తాలు మాత్రం అక్కడే ఉంచారు.అదేమిటని రైతు ప్రశ్నిస్తే ట్రాక్టర్లు పెట్టుకొని తరలించుకో అని నిర్వాహకులు నిర్లక్ష్య సమాధానం చెప్పుతున్నారే తప్పా తన ధాన్యాన్ని మాత్రం అక్కడ ఉంచారని బాధిత రైతులు వాపోయాడు.లారీని ఏర్పాటు చేసి బస్తాలు తరలించాలని నిర్వాహకులు, అధికారుల పలు మార్లు వేడుకున్న వారు పట్టించుకోలేదని రైతు ఆరోపించాడు.ఇటీవల కురిసిన అకాల వర్షాలకు అన్ని ధాన్యం బస్తాలు మొలకెత్తాయని రైతు కన్నీటి పర్యాంతమైయ్యాడు. అదేవిధంగా మరో రైతు శ్రీనివాసచారికి చెందిన 70 బస్తాలు కూడా కాంటా పెట్టి కొనుగోలు కేంద్రంలోనే మగ్గుతున్నాయి.ఆరుకాలం కష్టపడి పండిచిన పంటనుఅమ్ముకోవడానికి వస్తే పంట పాడేయ్యేవరకు నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుని,తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు వేడుకున్నారు.

## సూర్య కథనానికి స్పందన

**- మండలంలోని ప్రైవేటు పాఠశాలలు సమ్మర్ క్లాసెస్ నిర్వహించకూడదు**

**- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు**

**- మండల విద్యాధికారి శ్రీధర్**

కమలాపూర్ మే 11 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు వేసవి సెలవులలో ప్రత్యేక తరగతులు నిర్వహించకూడదని మండల విద్యాధికారి శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సూర్య దినపత్రికలో ప్రచురితమైన 'కాకతీయ విద్యాలయంలో సమ్మర్ క్లాసెస్' కథనం మండలంలో చర్చనీయాంశంగా మారడంతో స్పందించిన మండల విద్యాధికారి శ్రీధర్ ప్రైవేట్ పాఠశాలలను హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. డీఎస్ఎ హనుమకొండ జిల్లా కన్వీనర్ శివ మాట్లాడుతూ కమలాపూర్ మండలంలోని మర్రిపల్లి గూడెం గ్రామంలో కాకతీయ విద్యాలయం నిబంధనలను ఉల్లంఘిస్తు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని సమాచారంతో వెళ్లి డి.ఎస్.ఎ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించడం జరిగిందని దానికి జవాబుగా మండల విద్యాధికారి ఈ ప్రకటన చేయడం సంతోషకరమన్నారు. సూర్య దినపత్రిక కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## తరిగొప్పుల కేజీబీవీ లో దొంగల బీభత్సం

తరిగొప్పుల మే 11 మేజర్ న్యూస్ (సూర్య) : గుర్తుతెలియనీ వ్యక్తులు దొంగతనానికి పాల్పడిన సంఘటన తరిగొప్పుల మండల కేంద్రంలోని గ్రామ శివారులో గల కస్తూర్బా గాంధీ విద్యాలయంలో జరిగింది. శనివారం రోజున రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాలలో మెయిన్ డోర్ దగ్గర ఉన్న తాళాలు పగలగొట్టి ఏడవ తరగతి మరియు పదవ తరగతి క్లాస్రూ రూములో గల సీసీ కెమెరాలు, మానిటరు, డి వి ఆర్ ఐ, వి ప్యానెల్, దొంగలు విలువైన వస్తువులను దొంగలించారు వాటి విలువ సుమారు 2.60000 రూపాయలు ఉంటుందని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత తెలిపారుస అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిరోజు లాగే డ్యూటీకి వెళ్లిన సిబ్బందికి డోరు తాళం పగలగొట్టి ఉండడంతో అనుమానం వచ్చిన సిబ్బంది గడియ తీసి లోపలికి వెళ్ళగా అన్ని తరగతి గదుల డోర్లు తెరిసి ఉండడంతో అవ్వకైనా సిబ్బంది వెంటనే సమాచారాన్ని స్పెషల్ ఆఫీసర్ సునీతకు సమాచారాన్ని అందించారు వారి వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి ఎస్ఐ శ్రీదేవితో పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.



## చల్లా పరామర్శ




పరకాల, మే 11, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ 5వ వార్డు అధ్యక్షులు మోరే రాజేందర్ తండ్రి మోరె సారయ్య ఇటీవలే మృతి చెందారు. ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సారయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసు కున్నారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



కాజీపేట, మే 11, మేజర్ న్యూస్ సూర్య: మడికొండ రెడ్డి కన్వెన్షన్ హాల్లో జరిగిన భూపాలపల్లి జిల్లా వేములపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి కుమారుడి వివాహానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పొద్దుటూరి జువెల్ గార్డెన్స్ లో జరిగిన బానోత్ వెంకట్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధురాలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సొసైటీ చైర్మన్

**ఎలక్ట్రిక్ కాంటాలనే ఉపయోగించాలని హమాలీలకు ఆదేశం**

**నగరంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుల తొలగింపు**

**సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం సేకరణ**

**సూర్య కథనానికి స్పందన**

గణపురం, మే 11 మేజర్ న్యూస్ సూర్య: నగరంపల్లి సొసైటీ కొనుగోలు కేంద్రంలో గోల్ మాల్, కొనుగోలు కేంద్రాల్లో తూకంలో మోసం అనే శీర్షిక న ఆదివారం సూర్య మినీ లో ప్రచురితమైన కథనానికి గణపురం ప్రాథమిక





వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ స్పందించారు. మండలంలోని సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు కొనుగోలు కేంద్రాలను ఆదివారంతనిఖీ చేశారు.ఈ సందర్భంగా గొలుసు కాంటాల స్థానంలో ఎలక్ట్రిక్ కాంటాలను ఉపయోగించాలని హమాలీలను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంపల్లి సొసైటీ కొనుగోలు కేంద్రంలో జరిగిన అవగతవకలపై కొనుగోలు కేంద్రం నిర్వాహకులను తొలగించడం జరిగిందని వారి స్థానంలో సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు కుమార్ యాదవ్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎలక్ట్రిక్ కాంటాలను ఉపయోగిస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయన వెంట సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథ్ పల్లి, మే 11, మేజర్ న్యూస్ సూర్య: మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు.రఘునాథపల్లి మండలం శ్రీమన్నారాయణపురం గ్రామానికి చెందిన తిప్పారాపు ప్రణయ్ ఇటీవల మృతి చెందగా ఆదివారం స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మృతిని కుటుంబాన్ని సందర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామానికి చెందిన జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంద కుమారస్వామి సతీమణి బంద కోమలత ఇటీవల మరణించడంతో వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే





వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో**

**జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల రవాణా**

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే 11, మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి కొనుగోలు కేంద్రాన్ని నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు.గత వారం రోజుల నుండి ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు క్లస్టర్ ఇన్చార్జులు పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు వెంట వెంటనే తరలిస్తూ ఎప్పటికప్పుడు రైతులు, కాంట్రాక్టర్స్, హమాలీలు, సంబంధితనీ సమన్వయ పరుస్తూ వేగంగా ధాన్యం రవాణా చేస్తున్నారు.అవసరం ఉన్నచోట లారీలను సిద్ధంగా ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కాంటావేసి తరలించడం జరుగుతుందనీ,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తగినన్ని గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ సూచనల ప్రకారం ప్రతి ఒక్కరిని సమన్వయ పరుస్తూ కొనుగోలు చేస్తూ ధాన్యాన్ని తరలిస్తూ ఉన్నామని, వేసవి నేపథ్యంలో రైతులకు తల్లి సౌకర్యాలు కల్పించామని తెలిపారు.మరిపెడ క్లస్టర్ కు డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, తొర్రూరు క్లస్టర్ కు డీఎస్ఓ ప్రేమ్ కుమార్, కేసముద్రం క్లస్టర్ కు మనోజ్, మహబూబాబాద్ క్లస్టర్ కు రమేష్, జిల్లాస్థాయి లో సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఆర్డిఓ, ఐకెపి, పౌరసరఫరాల శాఖ సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తూ కొనుగోలను వేగవంతం చేస్తున్నారని ఆయన అన్నారు.నెల్లికుదురు మండలంలో రామన్నగూడెం, నైనాల, బ్రాహ్మణ కొత్తపల్లి, పెద్ద వంగర, తొర్రూరు , మండలలో ప్రత్యేకంగా లారీలను కేటాయించి ధాన్యాన్ని తరలించడం జరుగుతుందన్నారు.కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ధాన్యం రవాణా కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై సమన్వయ పరుస్తూ ఎలాంటి జాప్యం లేకుండా టెలిఫోన్ ద్వారా ఆదేశాలు ఇస్తూ పర్యవేక్షణ జరుగుతుందన్నారు.











# పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు**

**పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**గీసుగొండ,సంగెం మండలాలకు చెందిన 1740 మంది**

**లబ్ధిదారులకు రూ.5కోట్ల 65 లక్షల 79వేలు చెక్కులు పంపిణీ**

గీసుగొండ మే11 మేజర్ న్యూస్ (సూర్య)పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.ఆదివారం గీసుగొండ మండలం కొనయమాకుల రైతు వేదికలో గీసుగోండ,సంగెం,15,16,17 వ డివిజన్ లకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం అని,నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.గీసుకొండ మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు రూ.40 లక్షల 13వేలు, సంగెం మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు 41 లక్షల 65వేల 500రూ విలువ రూ,17 వ డివిజన్ కి చెందిన 13 మంది లబ్ధిదారులకు 4 లక్షల 37వేల 500 రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.

మొత్తం పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా 1740 మందికి రూ.5 కోట్ల 65 లక్షల 79 వేల 500 విలువ గల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామన్నారు.అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు.



## నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి రెండు పంటలకు

# గోదావరి జలాలు అందించే బాధ్యత నాదే

**పూడికతీత, చెట్ల తొలగింపు పనులు వేగంగా పూర్తి చేయాలి**

**జూన్ 30నాటికీ పనులు పూర్తి చేయాలి**

**జులైలో రైతులకు నీరు అందించాలి**

**అధికారులు, కాంట్రాక్టర్ సమన్వయంతో పని చేసి అనుకున్న సమయంలో పనులు పూర్తి చేయాలి**

**మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**ఘన్ పూర్ నుండి నవాబ్ పేట ప్రధాన కాలువ పూడికతీత పనుల పరిశీలన**



జనగామ అర్బన్, మే 11, మేజర్ న్యూస్ సూర్య: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి రెండు పంటలకు గోదావరి జలాలు అందించే బాధ్యత నాదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారంరఘునాథపల్లి మండలం శ్రీమన్నారాయణపురం, కంచనపల్లి గ్రామాల వద్ద ఘనపూర్ నుండి నవాబ్ పేట ప్రధాన కాలువ పూడికతీత, చెట్ల తొలగింపు, లేవలింగ్ పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి నీటి పారుదల శాఖ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లు, స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కంచనపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఘనపూర్ నుండి నవాబ్ పేట ప్రధాన కాలువ మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాన కాలువతో పాటు 10డిస్ట్రిబ్యూటరీస్ లు, సబ్ కెనాల్స్ లలో పూడికతీత, చెట్ల తొలగింపు, లేవలింగ్ పనులు ముమ్మరంగా జరుతున్నాయని పేర్కొన్నారు. శ్రీమన్నారాయణపురం వద్ద ఇసుక మేటల తొలిగింపు, చెట్ల తొలగింపు, కంచనపల్లి వద్ద కెనాల్ పై బ్రిడ్జ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ వర్షాకాలం, యాసంగి వరకు ఈ కాలువ ద్వారా రెండు పంటలకు సాగు నీరు అందిస్తానని వచ్చే యాసంగి వరకు మొత్తం కెనాల్ సిసి లైనింగ్ పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఒకసారి సిసి లైనింగ్ పూర్తి అయితే రానున్న 50 ఏళ్ల వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మన పంట పొలాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. కంచనపల్లి గ్రామంలో ఇప్పటికే సుమారు 85లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. కంచనపల్లి గ్రామానికి 60 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, రెండవ విడతలో మరో 40ఇల్లు మంజూరు ఇస్తానని తెలిపారు. కంచనపల్లి నుండి బాంజీపేట వరకు త్వరలోనే బీటి రోడ్డు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. దేనబండ నుండి కమలాపురం వరకు అదనపు విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు ఎంపీ నిధుల నుండి మంజూరు ఇప్పిస్తానని తెలిపారు. అన్ని పనులు ఒకేసారి చేయడం అంటే కష్టమని రానున్న 3ఏళ్లలో కంచనపల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని వెల్లడించారు. నియోజకవర్గంలో గతంలో చేతకాని దద్దమ్మలు ఉండేవారని విమర్శించారు. 10ఏళ్ల బి ఆర్ ఎస్ పాలనలో ఒక్కరికీ ఒక ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. కానీ ఇందిరమ్మ రాజ్యంలో నియోజకవర్గానికి 3వేల 500ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయాని అన్నారు. కొంత మంది కావాలని రాజకీయం చేస్తున్నారని, అయినా చెత్త మాటలు మాట్లాడే వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ అధికారం కోల్పోయిన అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం పైన విష ప్రచారం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణలో బాగుపడ్డది ఒక్క కల్వకుంట్ల కుటుంబం మాత్రమేనని అన్నారు. ఒక్క వారికే వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల భూములు, లగ్జరీ ప్యాలెస్ లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ,ఎస్ఈ సుధీర్, ఈఈ వినయ్ బాబు, డీఈ రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు

# దరఖాస్తులకు ఆహ్వానం



### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే 11, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఆసక్తి గల అర్హులైనఅభ్యర్థులు.. తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చునిఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.అభ్యర్థుల అర్హతలు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతో ఐటీఐ డ్రాఫట్స్ మెన్ (సివిల్),డిప్లొమా (సివిల్),బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత ఉండాలన్నారు.దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ ను 2025 మే 5 నుండి మే 17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100/- చెల్లించి పొందవచ్చన్నారు.

దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: మే 17,ఫీజు వివరాలు ఇ అభ్యర్థులకు రూ.10,000/-ఆఇ అభ్యర్థులకు రూ.5,000/-ఎస్సి/ ఎస్టీ అభ్యర్థులకు రూ.2,500/-లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని పేర్కొన్నారు. అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరుచుకోవాలని అట్టి ప్రకటన లో కలెక్టర్ పేర్కొన్నారు.

# అంబెడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ధర్మసాగర్ రూరల్, మే 11 మేజర్ న్యూస్ సూర్య: భారత రత్నా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వాడు కాదని అంబేద్కర్ అందరి వాడని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం ధర్మసాగర్ మండలం కేశవనగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారని తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అయిన భారత దేశం నేటికి ఐక్యంగా ఉంది అంటే, భిన్నత్వంలో ఏకత్వం కొనసాగుతుంది అంటే దానికి కారణం అంబేద్కర్ గారు రాజ్యాంగం మాత్రమేనని వివరించారు. దేశంలోని అన్ని మతాలకు, కులాలకు, వర్గాలకు



సమ ప్రాధాన్యత కల్పించారాని తెలిపారు. సమాజంలో అంటరాని తనాన్ని, కులవివక్షకు గురవుతున్న వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించిన మహనీయులు అంబేద్కర్ అని కొనియాడారు. ఆ రిజర్వేషన్ల ద్వారానే విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయాలలో ఎదగగలుగుతున్నామని తెలిపారు. సమ సమాజ స్థాపనకు కృషి చేసిన అంబేద్కర్ పీడీత వర్గాల ఆరాధ్య దైవమని అన్నారు. కేవలం చదువు తోనే మన జీవితాలలో మార్పు వస్తుందని, ఉన్నత చదువులు చదివి పోటీ ప్రపంచంలో నిలబడే విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. కేశవనగర్ చిన్న గ్రామం అయినా



రాజకీయంగా నాకు అండగా నిలబడుతుందని అన్నారు. 25ఏళ్ల క్రితం తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కేశవనగర్ గ్రామానికి రోడ్డు వచ్చిందని, ఇల్లు వచ్చాయని అన్నారు. మళ్ళీ ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలోనే ఇల్లు వచ్చాయని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ అని ఉదరగొట్టి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని ఏద్దేవా చేశారు. త్వరలోనే పెద్దపెండ్యాల నుండి కేశవనగర్ బీటి రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహా కమిటీ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## చిన్నారు ని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



పరకాల, మే 11, మేజర్ న్యూస్ సూర్య: పరకాల వాస్తవ్యులు లాసాని స్వప్న – నర్సింగ రావు దంపతుల కుమారుడు శివాన్ష్ నామకరణం, మొదటి పుట్టినరోజు వేడుకలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నేతలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోకిడి దీపక్ కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



నడి కూడ, మే 11, మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువనాయకులు మోకిడి దీపక్ ఇటీవలే రోడ్డుప్రమాదంలో మృతిచెందగా ఆదివారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి దీపక్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రమాదానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. దీపక్ కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.ఆయన వెంట మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.





## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ మే 11 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రురు మండలం వెలికట్టే గ్రామ మాజీ ఎంపీటీసీ బత్తుల యకయ్య కూతురు వివాహ మహోత్సవ వేడుకల్లో స్థానిక నాయకులతో కలిసి నూతన వదువరులను ఆశీర్వదించిన పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అనంతరం తొర్రురు మండల కేంద్రంలోని రామ ఉపేందర్ గార్డెన్ వివాహమహోత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, పెళ్లి అనేది ఒక పవిత్ర బంధం అని, కలకాలం సకల సౌభాగ్యాలతో సుఖ సంతోషాలతో, విలసిల్లాలని, ఆమె ఆకాంక్షించారు. ఒకరికి ఒకరు, అనుక్షణం అర్థం చేసుకుంటూ, ఈ మూడు ముళ్ళ బంధాన్ని, కొనసాగించి, నవ సమాజ కుటుంబ బంధానికి నాంది కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నివాళులు అర్పించిన చల్లా ధర్మారెడ్డి

నడి కూడ, మే 11 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండల కేంద్రానికి చెందిన గోనెల సుదర్శన్ కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందగా సుదర్శన్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి . ఆయన వెంట వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.



# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**పరకాల నియోజకవర్గం వ్యాప్తంగా నేడు ఒక్కరోజే 447 మంది లబ్ధిదారులకు 1కోటి56 లక్షల 95వేల 500 రూ విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశాం**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



పరకాల, మే 11, మేజర్ న్యూస్ సూర్య: పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. పరకాల మండలానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు 9 లక్షల 36 వేలు, పరకాల టౌన్ కి చెందిన 32 మంది లబ్ధిదారులకు 12 లక్షల 16వేల 500రూ, నడికుడ మండలానికి చెందిన 65 మంది లబ్ధిదారులకు 23 లక్షల 30 వేలు, ఆత్మకూరు మండలం చెందిన 43 మందికి 15 లక్షల 13వేల 500 రూ, దామర మండలానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు 10 లక్షల 83వేల 500 రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను




పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. రైతు బీమా ద్వారా 7.10 కోట్లు ఎల్ వో సి ద్వారా 1.72 కోట్లు, సీఎంఆర్ఎస్ ద్వారా 5.66 కోట్లు, కళ్యాణ లక్ష్మి ద్వారా 17.21 కోట్లు,11.60 కోట్ల వడ్డీ లేని రుణాలు, ఎస్హెచ్జి బ్యాంకు లింకేజీ రుణాలు 205.75 కోట్లు, శ్రీనిధి ద్వారా 15.28 కోట్లు రైతు రుణమాఫీ 198.76 కోట్లు తదితర సంక్షేమ పథకాలు నియోజకవర్గ వ్యాప్తంగా అమలు చేస్తున్నామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా మంజూరు చేసి అందించిన సీఎం రేవంత్ రెడ్డి కి లబ్ధిదారుల తరపున ధన్యవాదాలు తెలిపారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని అన్నారు. గత 10 సంవత్సరాల బి ఆర్ స్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడినారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పార్టీలకు అతీతంగా పంపిణీ ఇస్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి కి లబ్ధిదారుల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పరకాల పట్టణ మండల అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి దేవేందర్ రెడ్డి, పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పాల్గొన్నారు.





## దామెరుప్పుల వారి వివాహ వేడుకలో పాల్గొన్న చల్లా

దామెర, మే 11 , మేజర్ న్యూస్ సూర్య: దామెర మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దామెరుప్పుల శంకర్ - లలిత దంపతుల కుమార్తె స్నేహశ్రీ - శ్రావణ్ కుమార్ ల వివాహానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలి

**భారత సైన్యం, దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

**శ్రీ భద్రకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు, చండీ హోమం**



హనుమకొండ , మే 11, మేజర్ న్యూస్ సూర్య, ఉగ్రవాదం పై భారత్ జరుపుతున్న ధర్మ యుద్ధంలో ఆపరేషన్ సింధూర్ విజయ వంతం గా పూర్తి అవ్వాలని, భారత సైన్యం, దేశ ప్రజలు సుభిక్షం గా ఉండాలని దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం శ్రీ భద్రకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు, చండీ హోమం నిర్వహించారు. ఆలయ ఈఓ కె. శేషు భారతి ఆధ్వ ర్యంలో ఆలయ అర్చకులు నాగరాజు శర్మ, సామవేద పారాయణదారు ప్రదీప్ కుమార్ శ ర్మ, అర్చకులు సురేష్ శర్మ, అరవింద శర్మ, పర్యవేక్షకులు విజయకుమార్ ఆధ్వ ర్యంలో ఆలయంలో చండీ హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో హరినాథ్, అశోక్, కృష్ణ, శ్యాంసుందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## కన్నుల పండుగ గా మత్స్యా గిరీషుని కళ్యాణం



శాయంపేట, మే 11, మేజర్ న్యూస్ సూర్య : శ్రీ మత్స్యగిరి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం మత్స్యగిరి స్వామి, భూదేవి శ్రీదేవిల కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, యాగ్నికులు వీరవల్లి వేణుగోపాల చారి స్వామివారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా అంగరంగ వైభవంగా జరిపించారు. స్వామి వారికి ట్రస్ట్ బోర్డు చైర్మన్ సామల రాజమణి బిక్షపతి దంపతులు పట్టు వస్త్రాలను, తలంబ్రాలను సమర్పించారు. కళ్యాణ అనంతరం స్వామివారి అన్న ప్రసాదాన్ని చైర్మన్ బిక్షపతి రాజమణి దంపతులు భక్తులకు అందజేశారు. ఈ కళ్యాణ వేడుకలో గట్ల సరోజన విజయపాల్ రెడ్డి దంపతులు, జిందం మాధవ్, రమ్య, జిన్నా ప్రతాప్ సైనారెడ్డి, కృపాకర్ రెడ్డి, గట్ల భగవాన్ రెడ్డి, శివ రామకృష్ణారెడ్డి, కందగట్ల కోటేశ్వర్, దేవేందర్,చిందం రవి, మనీష్ రెడ్డి, బాసని మార్కండేయ, వినుకొండ శంకరాచారి, మార్త సుమన్, వనం దేవరాజు, దిండుగాల వంశీ, భాసని బాలకృష్ణ, గిద్దమారి సురేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని, మహాకాళేశ్వరుడిని దర్శించుకున్న మార్నేని దంపతులు

హనుమకొండ ,మే 11, మేజర్ న్యూస్ సూర్య: మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జ్యోతిర్లింగాలలో ఒకటైన మహా కాళేశ్వరుడిని మరియు శక్తి పీఠాలలో ఒకటైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని , క్షేత్ర పాలకుడు కాల భైరవుడుని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ ₹మార్నెనీ రవీందర్ రావు - మధుమతి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## చదువు,కళలు కేరాఫ్ అడ్రస్

# ప్రభుత్వ బడులు

### ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి శిక్షణ శిబిరాలు

### వ్యక్తిగత నైపుణ్యాలకు సోపానాలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మే 11, మేజర్ న్యూస్ సూర్య: మేము పోము సర్కార్ బడులకు అనే రోజులు పోయి.. నేడు.. వేసవి సెలవుల్లో కూడా విద్యార్థులు ఆహ్లాదం గా...ప్రభుత్వ బడుల్లోనే గడిపే రోజులు వచ్చాయి విద్యార్థులకు ఉన్నతమైన చదువు, పౌష్టిక ఆహారం అందించడంతో పాటు నేడు ప్రభుత్వ పాఠశాలలు కళలకు కూడా కేర్ ఆఫ్ అడ్రస్ గా మారుతున్నాయి అంటే అతిశయోక్తి కాదు. ఒకప్పుడు బడి అంటే చదువు మాత్రమే,కానీ నేడు చదువు ఒక్కటే కాదు వివిధ రకాల ఆట, పాటలతో, కళలతో... వేసవి సెలవుల్లో కూడా కళకళలాడుతున్నాయి . మన ప్రభుత్వ పాఠశాలలు. చాలా గ్రామీణ ప్రాంతాల్లో వేసవి సెలవులు వచ్చాయి అంటే అమ్మమ్మ ఇంటికో కో, నానమ్మ ఇంటికో పోయే వాళ్ళు కొందరు అయితే చాలా మంది వారి ఆర్థిక పరిస్థితి దృష్ట్యా తల్లిదండ్రుల తో పాటు ఏ కూలీకో వెళ్లే వాళ్ళు లేకపోలేదు. ఇలాంటి వాతావరణం పోయి ప్రతీ విద్యార్థి లో ఏదొక ప్రతిభ దాగి ఉంటుంది దాన్ని బయటకు తీసి అందులో శిక్షణ ఇప్పించి , ఆ కళ వారికి ఆర్థికంగా ఉపయోగ పడాలన్న లక్ష్యం తో ప్రభుత్వం యంగ్ ఇండియా వేసవి శిక్షణ తరగతులను ప్రారంభించింది. జిల్లా లో ప్రారంభం అయిన ఈ శిక్షణ తరగతుల గురించిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాటల్లోనే ప్రస్తుత పోటీ ప్రపంచంలో రోజురోజుకూ చదువుల్లో ర్యాంకులు, మార్కులే ప్రాధాన్యంగా మారిపోయాయి.చిన్నారులు ఎక్కువ సమయం పుస్తకాలతో పాటు టీవీలు, మొబైల్ ఫోన్లకు అతుక్కుపోతుడంటంతో వారి మెదళ్లలో ఊహాశక్తి, సృజనాత్మకత తగ్గిపోతోంది.ఏడాది పొడవునా పుస్తకాలతో కుస్తీపట్టే విద్యార్థులు, వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంపుల ద్వారా ఎన్నో కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాలని ప్రభుత్వ ఆలోచన.వేసవి సెలవుల్లోనూ విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచాలని ప్రభుత్వం వేసవి శిక్షణ శిబిరాలకు శ్రీకారం చుట్టింది .మన జిల్లా లో కేజీబీవీ చౌడారం లో మే 5వ తేదీన ప్రారంభమయిన నివాస వేసవి కాల శిబిరం 15 రోజుల పాటు జరుగుతుంది. 6వ తరగతి నుండి 11వ తరగతి వరకు చదువుతున్న బాలికలు ఈ శిబిరంలో పాల్గొనడానికి అర్హులు. ఇప్పటివరకు దాదాపు 56 మంది బాలికలు వివిధ కళల్లో శిక్షణ పొందుతున్నారు 15 రోజుల పాటు నృత్యం, సంగీతం, క్రీడలు, యోగా, స్పీడ్ మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లిష్ వంటి కార్యాచరణల్లో శిక్షణ ఉంటుంది . నిపుణులైన సిబ్బందితో, సంరక్షకుల పర్యవేక్షణలో, స్నేహపూర్వక వాతావరణంలో క్యాంపు నిర్వహణ జరుగుతోంది . క్యాంపు కోఆర్డినేటర్స్ గా రాణి , రజిత ప్రత్యేక అధికారిణులుగా, క్యాంప్ లో ఎస్ ఓ లు, పి ఈ టి లు, నైట్ వాచ్ వుమన్ లు నైట్ డ్యూటీ లో కూడా ఉంటారు .

**8 నుంచి ప్రారంభం అయిన యంగ్ ఇండియా వేసవి శిబిరాలు**

విద్యార్థుల అంతర్గత సామర్థ్యాలను,సృజనాత్మకత నైపుణ్యాలను గుర్తించి వాటికి పదును పెట్టడమే లక్ష్యంగా తొలిసారిగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో యంగ్ ఇండియా వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహించ తలపెట్టింది .అందుకనుగుణంగా ఈ నెల 8 వ తేదీ నుండి జిల్లాలో 72 ఉన్నత, 9 ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఈ క్యాంపు లను నిర్వహిస్తున్నాం . 6 నుంచి 17 ఏళ్ల లోపు ఉన్న బాల బాలికలు ఉదయం 8 గం.ల నుంచి 11 గం.ల వరకు, ఇలా 15 రోజుల పాటు శిక్షణ తీసుకుంటారు .పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ఉపాధ్యాయుడు ప్రతి రోజు ఈ శిబిరాలను దగ్గరుండి పర్యవేక్షిస్తారు.

**వివిధ అంశాలపై శిక్షణ**

పిల్లల ఆసక్తికనుగుణంగా కుట్లు,అల్లికలు, ఇండోర్ గేమ్స్,బొమ్మలు తయారు






చేయడం, చిత్ర లేఖనం, డ్యాన్స్, సంగీతం, డ్రమ్స్ వాయించడం, పాటలు పాడడం,ఏకపాత్రాభినయం,మిమిక్రీ,స్కిట్స్,మైమ్, యాంకరింగ్ , స్పోకెన్ ఇంగ్లీష్, వేదిక్ గణితం,మౌలిక కంప్యూటర్ పరిజ్ఞానం,కథలు చెప్పడం,రాయడం,చేతిరాత అభివృ ద్ధి పరుచుకోవడం,వ్యక్తిత్వ వికాసం, సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేయడం,సామాజిక సేవ, తెలంగాణ సాంప్రదాయ కళల పై శిక్షణ ఇవ్వనున్నరని చివరి రోజు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను కూడా అందిస్తాము. శిక్షణ కు హాజరవుతున్న విద్యార్థులకు స్నాక్స్ కూడా అందిస్తున్నాం.మొత్తం జిల్లా కి సంబందించి చోడరాం కేజీవీబీ లో 56 మంది బాలికలు నివాస వేసవి శిక్షణ తరగతులకు హాజరువుతుండగా వారి కోసం మొత్తం రిసోర్స్ పర్సన్ లు 10 మంది ని నియమించగా, యోగ,స్పీడ్ మాథ్స్, పెయింటింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ లకు



2500 చొప్పున, డాన్స్ మ్యూజిక్ , కంప్యూటర్ స్కిల్స్ , స్పోరట్స్ కి 5000 చొప్పున, క్యాంప్ కోఆర్డినేటర్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ లకు 5000,3500 చొప్పున గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు.అలాగే బాలికల కోసం 100 మంది కొరకు మొత్తం జిల్లా విద్య శాఖ నుండి 196000 రూపాయలను ఖర్చు చేస్తున్నారు. డే క్యాంప్ లో ఇద్దరు ట్రైనర్స్ కి 3000 చొప్పున, కుకింగ్, హెల్పర్ కి 1000 రూపాయల చొప్పున గౌరవ వేతనం అందిస్తుండగా,ఒక క్యాంప్ లోని 50 మంది బాలబాలికలకు గాను 11250 చోప్పున, వంద మంది కి 22500 ఖర్చు చేస్తున్నాము.



## గోపాల్ కుటుంబాన్ని పరామర్శించిన సంజీవ్ నాయక్.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య మే 11.మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి ఎచ్ పి గ్యాస్ ఏజెన్సీ డీలర్ బానోత్ గోపాల్ తల్లి బానోత్ సుక్కి అనారోగ్యంతో ఈ మధ్యకాలంలో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు సంజీవ్ నాయక్ ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులు రాజ్యా ,బాలు,హనుమాన్,కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వీరు నాయక్, లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజకుమార్ జాధవ్,టీఎస్ టిటిఎఫ్ కొత్తగూడెం జిల్లా నాయకులు మోహన్ రాథోడ్, బాలకృష్ణ,శివాజీ,సాయి,రవి, దేవేందర్, కిషన్,తదితరులు పాల్గొన్నారు.

### మృతుడు పులి కృష్ణయ్య భౌతికాయానికి నివాళి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్



దంతాలపల్లి మే11 (సూర్య న్యూస్) మండలంలోని రామానుజపురం గ్రామంలో పులి కృష్ణయ్య ఆదివారం మృతి చెందగా ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డి ఎస్ రెడ్యా నాయక్ ఈ సందర్భంగా ఆ కుటుంబాన్ని ఓదార్చి టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఓలాద్రి ఉమా మల్లారెడ్డి రెడ్డి,వీరబోయిన కిషోర్,ధర్మారపు నాగయ్య,మల్లం లింగన్న

## తాడి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి



నెల్లికుదురుమే 11 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన చీకటి ప్రభాకర్ గౌడ్(48) తాడి చెట్టుఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తుజారిపడిమృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది.గీత వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నవారి కుటుంబపెద్ద మృతి చెందడంతమకు తీరని లోటును మిగిల్చిందని మృతుని భార్య నరసమ్మ విలపించారు.ప్రభుత్వం స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

# రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు














### -ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల రవాణా

### -అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి

మహబూబాబాద్ ,మే 11, మేజర్ న్యూస్ (సూర్య):ప్రతి కొనుగోలు కేంద్రాన్ని నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు.గత వారం రోజుల నుండి ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు క్లస్టర్ ఇన్చార్జులు పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు వెంట వెంటనే తరలిస్తూ ఎప్పటికప్పుడు రైతులు, కాంట్రాక్టర్స్, హమాలీలు, సంబంధితనీ సమన్వయ పరుస్తూ వేగంగా ధాన్యం రవాణా చేస్తున్నారు.అవసరం ఉన్నచోట లారీలను సిద్ధంగా ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కాంటావేసి తరలించడం జరుగుతుందనీ,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తగినన్ని గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ సూచనల ప్రకారం ప్రతి ఒక్కరిని సమన్వయ పరుస్తూ కొనుగోలు చేస్తూ ధాన్యాన్ని తరలిస్తూ ఉన్నామని, వేసవి నేపథ్యంలో రైతులకు తల్లి సౌకర్యాలు కల్పించామని తెలిపారు.మరిపెడ క్లస్టర్ కు డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, తొర్రూరు క్లస్టర్ కు డీఎస్ఓ ప్రేమ్ కుమార్, కేసముద్రం క్లస్టర్ కు మనోజ్, మహబూబాబాద్ క్లస్టర్ కు రమేష్, జిల్లాస్థాయి లో సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఆర్డిఓ, ఐకెపి, పౌరసరఫరాల శాఖ సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తూ కొనుగోలను వేగవంతం చేస్తున్నారని ఆయన అన్నారు.నెల్లికుదురు మండలంలో రామన్నగూడెం, నైనాల, బ్రాహ్మణ కొత్తపల్లి, పెద్ద వంగర, తొర్రూరు , మండలలో ప్రత్యేకంగా లారీలను కేటాయించి ధాన్యాన్ని తరలించడం జరుగుతుందన్నారు.కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ధాన్యం రవాణా కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై సమన్వయ పరుస్తూ ఎలాంటి జాప్యం లేకుండా టెలిఫోన్ ద్వారా ఆదేశాలు ఇస్తూ పర్యవేక్షణ జరుగుతుందన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి మే 11 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన రాపోలు తిరుపతి కూతురు సౌమ్య శ్రీ వివాహం సోము తో జరగగా అదేవిదంగా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ఆనంతోజు సోమలింగా చారి కుమారుడు హరీష్ మరియు దర్దపల్లి గ్రామానికి చెందిన వేల్పుల సోమనర్సయ్య కుమారుడి లవివాహాలకి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు. వారి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,యువజన నాయకులు ,సోషల్ మీడియా నాయకులు తదితరులు ఉన్నారు.

## మాతృ దినోత్సవం సందర్భంగా సహస్ర గర్ల్స్ హాస్టల్లో ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించిన కాజీపేట ట్రాఫిక్ ఎస్సై రావెళ్ళ రామారావు



కాజీపేట మే 11 మేజర్ న్యూస్ (సూర్య) మాతృ దినోత్సవ సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ ఎస్ఐ రావెళ్ల రామారావు సహస్త్ర మహిళా హాస్టల్లో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేజీలలో చదువుకుంటున్న విద్యార్థినిలు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ లలో ప్రతిరోజు వచ్చి పోయే దారిలో ప్రతి ఒక్కరు నడిపే బైక్స్ లో ఆర్ సి, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ తప్పనిసరిగా పెట్టుకొని ఉండాలి. హెల్మెట్ పెట్టుకోవడమే కాకుండా త్రిబుల్ రైడింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, రేష్ డ్రైవింగ్ చేయరాదని ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థినిలకు గుర్తు చేశారు. మాతృ దినోత్సవ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎ ఎస్ ఐ శోభారాణి మాట్లాడుతూ కాలేజీలకి, హాస్టల్స్ కి, ఉద్యోగానికి వెళ్లే అమ్మాయిలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారికోసం షీ టీం, భరోసా అండగా ఉన్నాయని ఇటువంటి సమస్యలు వచ్చిన చెప్పుకోవడానికి రోడ్డుపై ఉన్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మీ కోసం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది హాస్టల్ ఉమెన్స్, కానిస్టేబుల్ శ్రవణ్, మురళి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం హాస్టల్ మహిళలకు మిఠాయిలు పంపిణీ చేసిన ఎస్ఐ రావెళ్ల రామారావు.

## హనుమాన్ జయంతి సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించిన దేవాలయ కమిటీ సభ్యులు



కాజీపేట మే 11 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణం లో జూబ్లీ మార్కెట్ లో గల దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా వేడుకల గురించి కరపత్రాన్ని ఆలయ కమిటీ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దేవాలయ పూజారి జాగళ్లపూడి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ 2025 మే 20వ తేదీ మంగళవారం నుండి 2025 మే22 గురువారం వరకు ఈ మూడు రోజులు కూడా హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు సోలాపూర్ బాజా భజంత్రీల నడుమ హనుమాన్ శోభాయాత్ర జరుగుతుంది, 21వ తేదీన 108 సార్లు మన్య సూక్త హోమం నిర్వహించబడుతుంది, 22వ తేదీన హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం నుండి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన ప్రసాద వితరణ జరుగుతుంది. ఈ సందర్భంగా హనుమాన్ దీక్ష స్వాములు భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని పూజా కార్యక్రమాలలో పాల్గొని ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు పొందగలరని శ్రీనివాస శర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు హనుమాన్ యూత్ సభ్యులు మహిళ భక్తులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తహసీల్దార్ ఎర్రయ్య..





### ధాన్యాన్ని మిల్లులకు తరలింపు...

కేసముద్రం, మే 11, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల తహసీల్దార్ రాగం ఎర్రయ్య మండలంలోని అన్నారం, తాల్లపూసపల్లి, కల్వల, కోరుకొండపల్లి క్రాస్ రోడ్, మహమూద్ పట్నం, ధన్నసరి గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎర్రయ్య అక్కడ ఉన్న రైతులకు,సెంటర్ ఇంచార్జ్ లకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే విషయమై తగు సూచనలు,సలహాలు అందజేశారు. వరి ధాన్యం మిల్లులకు తరలించేందుకు లారీల కొరత ఉండడం వలన కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా తరలించుటకు రైతులతో మాట్లాడి ట్రాక్టర్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించి వెంటనే మిల్లులలో సైతం దిగుమతి చేయించారు. మండలం లో ఉన్న 10 కొనుగోలు కేంద్రాలతో కలిపి ఇప్పటివరకు15లారీలు, 30 ట్రాక్టర్లలో 6254 క్వింటాళ్ళ వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించినట్లు తహసీల్దార్ ఎర్రయ్య తెలిపారు.అదేవిదంగా కేసముద్రం మండలం లో ఉన్న అన్ని కొనుగోలు కేంద్రాలతో కలిపి ఇప్పటి వరకు 53851 క్వింటాళ్ళ వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించినట్లు మండల తహసీల్దార్ రాగం ఎర్రయ్య తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భీమదేవరపల్లి, మే 11(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గత స్మృతులను నెమరు వేసుకుంటూ సందడి చేశారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు. ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఇందులో అప్పటి ఉపాధ్యాయులు బేరె యాదగిరి, అల్లం నర్సయ్య, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, ప్రకాష్, ఉమామహేశ్వర్, గోపాల్ రెడ్డి, ఆదిరెడ్డి, పూర్వ విద్యార్థులు హిమాసాగర్, రవీందర్, నరేందర్, శ్రీధర్, అనిత, సుజాత పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ప్రభుత్వ విప్ పరామర్శ




మరిపెడ,మే 11,మేజర్ న్యూస్(సూర్య):ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఆదివారం పరామర్శించారు.మరిపెడ మండలం జాతీయ రహదారి 365 సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ సమీపంలో మరిపెడ మండలం గ్రామపంచాయతీలోనే బొజ్జ తండా,వాగు ఒడ్డు తండా, వెక్కురం తండా యువకులు రాత్రి సమయంలో మరిపెడ బంగ్లా కు వెళ్తుండగా క్రమంలో రెండు బైకులు ఢీకొని గుగులోతు కార్తీక్(22),భూక్యా సంతోష్(19) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో గాయపడిన అజ్మీర సుధీర్(18) చికిత్స పొందుతూ మరుసటి రోజు మృతి చెందారు.వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.జరిగిన ప్రమాదంపై మృతుని కుటుంబ సభ్యులు పలు అనుమానాలు ఉన్నాయని వ్యక్తం చేశారు.రాత్రి వెతికాబట్టిలకు రేగడి మట్టి తోలుతున్న క్రమంలోనే వాహనాలు తగిలి ఉంటాయని అనుమాలను ఉన్నాయని ఎమ్మెల్యేకు తెలియజేశారు.సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని మృతిని తల్లిదండ్రులు గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. పరామర్శ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలం రవీందర్ రెడ్డి,బావోజి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగిజర్ల జగదీష్, గుగులోతు రాజు,సుధాకర్, లక్ష్మి,నారాయణ,వీరభద్రం, బానుబుషి, శ్రీను,వెంకన్న, గండి వీరభద్రం,తొట్టి సత్యం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# అడవిపంది దాడి ఇద్దరికీ తీవ్ర గాయాలు





కొత్తగూడ, మే 11(మేజర్ న్యూస్ (సూర్య) అడవిపంది దాడి చేసిన ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయినాయి. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ నుండి నర్సంపేట వెళ్లే దారిలో గువ్వలబోడు సమీపంలో ఆదివారం రోజున నర్సంపేట కు వెళుతున్న బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి పై అలాగే ఆటోలో ప్రయాణిస్తున్న జాటోత్ లక్ష్మి (40)లపై అడవిపంది దాడి చేయగా గాయాలు అయినాయి. బైక్, ఆటోలకు ఢీ కొనడంతో అడవిపంది స్పార్ట్ లోనే చనిపోయింది. గాయపడిన ఇద్దరు వ్యక్తులను చికిత్స నిమిత్తం 108 సహాయంతో నర్సంపేటలోని ఏరియా హాస్పిటల్ కు తరలించారు.

# ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు...



మహబూబాబాద్ మే 11మేజర్ న్యూస్ (సూర్య) పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి, తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలో నీ ప్రభుత్వ, జిల్లా పరిషత్, కే. జి. బి. వి., ఆదర్శ పాఠశాలాల ఉపాధ్యాయులకు 13 మే 2025 నుండి జిల్లా స్థాయిలో మూడు దశలలో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని జిల్లా విద్యా శాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ శిక్షణకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తప్పనిసరిగా హాజరు కావాలని, శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. 13 మే 2025 నుండి 17 మే 2025 వరకు బయ్యారం, చిన్నగూడూరు, దంతాలపల్లి, డోర్నకల్, గంగారం, గార్ల, గూడూరు, కేసముద్రం, తొర్రూరు మండలాలలకు సంబంధించి స్కూల్ అసిస్టెంట్ మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులకు, ప్రైమరీ లెవెల్ ఎం. ఆర్. పి లకు తెలంగాణ ఆదర్శ పాఠశాల, మహబూబాబాద్ సెంటర్ లో, స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులకు ఏకశిల ఏంజెల్స్ హై స్కూల్, మహబూబాబాద్ లో, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్, ఎస్. జి. టి, ఐ. ఈ. ఆర్. పి లకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మహబూబాబాద్ లో శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. 20 మే 2025 నుండి 24 మే 2025 వరకు కొత్తగూడ, కురవి, మహబూబాబాద్, మరిపెడ, నెల్లికుదురు, నర్సింహులపేట, పెద్ద వంగర, సీరోల్, ఇనుగుర్తి మండలాలలకు సంబంధించి స్కూల్ అసిస్టెంట్ మ్యాథమెటిక్స్, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్, స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయులకు, తెలంగాణ ఆదర్శ పాఠశాల మహబూబాబాద్ లో, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్, స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయులకు ఏకశిలా ఏంజెల్స్ హై స్కూల్, మహబూబాబాద్ లో, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మహబూబాబాద్ నందు, స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మహబూబాబాద్ లో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. తేదీ. 26 మే 2025 నుండి 30 మే 2025 వరకు బయ్యారం, చిన్న గూడూరు, దంతాలపల్లి, డోర్నకల్, గంగారం, గార్ల, గూడూరు, కేసముద్రం, తొర్రూరు మండలాలకు సంబంధించి స్కూల్ అసిస్టెంట్ తెలుగు, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు తెలంగాణ ఆదర్శ పాఠశాల మహబూబాబాద్ నందు, స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయులకు ఏకశిలా ఏంజెల్స్ హై స్కూల్, మహబూబాబాద్ నందు, స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మహబూబాబాద్ నందు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఇట్టి శిక్షణ కార్యక్రమాలకు ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

# ఆర్యవైశ్య సంఘం నూతన భవనం ప్రారంభోత్సవం





పాలకుర్తి మే 11 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం గూడూరు గ్రామ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గ్రామ నూతన భవనాన్ని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్ మరియు జిల్లా ఉపాధ్యక్షుడు చిదర జగదీశ్ లు కలిసి ప్రారంభించారు. గూడూరు గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పటూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ దానికి దాతలకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని మొట్టమొదటి గ్రామ నికి సంబంధించిన ఆర్యవైశ్య భవన్ నిర్మించుకోవడం చాలా గర్వకారణం అని అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఒక భవనాన్ని ఉండాలని అది త్వరగా ఈ సంవత్సరం లోకి అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు గ్రామ కార్యదర్శి బచ్చు సోమేశ్వర్, కోశాధికారి గందే సోమయ్య,మండల ప్రధాన కార్యదర్శి తమ్మి రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు చీదర జగదీష్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాగమల్ల సోమేశ్వర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,మండల గౌరవ అధ్యక్షులు చారగొండ్ల సదానందం,అదనపు కార్యదర్శి పబ్బ సంతోష్, జిల్లా కార్యదర్శులు బోనగిరి కృష్ణమూర్తి, నంగునూరు రవీందర్, మండల యూత్ అధ్యక్షులు చారగొండ్ల శివ, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు రాపాక రఘు, వాసవి క్లబ్ పాలకుర్తి అధ్యక్షుడు మెతుకు రాజు,రాపాక విజయ్, జిల్లా సలహాదారులు రాపాక సత్యనారాయణ, బజ్జూరి వేణుగోపాల్, బోనగిరి రంగయ్య, ఇమ్మడి దామోదర్,తమ్మి కృష్ణమూర్తి, మండల మహిళా అధ్యక్షురాలు బోనగిరి రమాదేవి, ప్రధాన కార్యదర్శి బోగ్గారపు దివ్య జ్యోతి, కోశాధికారి నాగమళ్ళ వనిత,అల్లాడి వెంకటేశ్వర్లు,గజ్జి బాబురావు,బచ్చు కృష్ణమూర్తి, గందే వెంకన్న, తమ్మి మధు, కొండా సునీల్, లాగిశెట్టి సంతోష్, పట్టూరి రాకేష్ పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం



కాజీపేట మే 11 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలం బాపూజీ నగర్ ప్రాంతానికి చెందిన కందుకూరి ఎల్లయ్య మేస్త్రి సతీమణి కందుకూరు జయమ్మ ఇటీవల మరణించింది. వారి ఆర్థిక పరిస్థితి ని దృష్టిలో ఉంచుకొని కందుకూరి జయమ్మ దశదినకర్మ కోసమని అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం వారు 50 కిలోల సన్నబియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. సంగం ముఖ్య నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి సంఘం తరఫున ఆర్థికంగా అండగా ఉంటామని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ కుల సంక్షేమ సంఘం చైర్మన్ బొడ్డు దేవయ్య, ముఖ్య సలహాదారులు పసునూరి మనోహర్, సలహాదారులు సందెల విజయ్ కుమార్, కన్వీనర్ మేకల మల్లికార్జున్, కో కన్వీనర్ రామగిరి శ్రీనివాస్, సభ్యులు దుబ్బాసి నర్సింగరావు, కొండ్ర తిరుపతి, నదునూరి రాజు, లక్ష్మణ్, కొంపల్లి లక్ష్మణ్, వనపాక రాజేందర్, బొజ్జపల్లి నర్సింగరావు, కాదాసి లక్ష్మయ్య, మచ్చ బాబురావు, నదునూరి హరి ప్రసాద్, మేకల హరికృష్ణ, కందుకూరి విజయ్, కప్పంపల్లి మోహన్ రావు, కవ్వంపల్లి చందర్, మొక్కల కుమారస్వామి, పోశెట్టి జార్జి, పూల కొలిమార గోపి, బట్టు దామోదర్, బట్టు శ్యామ్, సందిపాక శంకర్, నాతరి శ్రీనివాస్, నాథరి రాజయ్య (మేస్త్రి), లింగాల వీరస్వామి హాజరయ్యారు.

# కామ్రేడ్ అరుణశ్రీ ఆశయాల బాటలో పయనిద్దాం....



మహబూబాబాద్ మే 11 మేజర్ న్యూస్(సూర్య)యుక్త వయసులోనే విప్లవోద్యమాల బాట పట్టిన అరుణశ్రీ చివరి శ్వాస దాకా ఆ బాటలోనే పయనించిందని, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పట్టుదలతో ఉద్యమ బాటలో పయనించిన అరుణ శ్రీ ధన్యజీవి అని ఆమె సంతాప సభలో వక్తలు కొనియాడారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని బాలాజీ గార్డెన్ లో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగిన అరుణ శ్రీ సంతాప సభలో సిపిఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.గోవర్ధన్, పిఓడబ్ల్యూ జాతీయ సమన్వయకర్త జి. ఝాన్సీ, ఇల్లెందు,మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, బానోత్ శంకర్ నాయక్, బండి పుల్లయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ నిర్బంధ కాలంలో అరుణశ్రీ ఉద్యమ రక్షణ కోసం ఎంతో కీలకమైన పాత్ర పోషించారని, పిల్లలను క్రమశిక్షణతో పెంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన అరుణశ్రీ చివరిదాకా ప్రజల పక్షపాతిగా, ఉద్యమ ప్రేమికురాలుగా కొనసాగారని అన్నారు.అరుణశ్రీ వీఎస్ లక్ష్మీ పురంలో శేరి వెంకటయ్య,ప్రమీల దంపతులకు 1966లో జన్మించిందని, అమరులు సురేషన్న, మాధవన్న తదితర నాయకుల ప్రభావంతో విప్లవోద్యమ కార్యకర్తగా మారిందన్నారు. 10వ తరగతి వరకు చదువుకొన్న అరుణశ్రీ 1983 లో ఎంఎల్ పార్టీ కార్యకర్తగా చేరి ఇల్లందు,మహబూబాబాద్ ప్రాంతాలలో మహిళా నాయకులతో కలిసి అనేక గ్రామాలు తిరిగిందని,ఈ క్రమంలోనే ఎంఎల్ పార్టీ నాయకుడిగా వున్న కామ్రేడ్ మండల వెంకన్నను జీవిత సహచరునిగా ఎన్నుకొన్నదని అన్నారు. కామ్రేడ్ దొరన్నపై దాడి జరిగిన సందర్భంగా కంబాలపల్లి వద్ద రాస్తా రోఖోకు నాయకత్వం వహించి స్ఫూర్తి దాయమైన మిలిటెన్సీ ప్రదర్శించిందని, మానసిక, శారీరక అనారోగ్యం కారణంగా ఆమె ఇంటికి పరిమితమైనప్పటికీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ఆత్మీయతా, అనురాగాలతో వ్యవహరించేదని,ద్వేషం, అసూయ అంటే ఆమెకు తెలియదని,చివరి శ్వాస దాకా విప్లవోద్యమం పట్ల దృఢమైన విశ్వాసంతో, ప్రజలఎడల ప్రేమతో వ్యవహరించిందని కొనియాడారు.పీడిత ప్రజల పక్షపాతిగా, విప్లవోద్యమ కార్యకర్తగా ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న అరుణశ్రీ జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని, ఆమె ఆశయాల బాటలో పయనించాలని వక్తలు కోరారు. ఈ సభలో ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి చిన్న చంద్రన్న,సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారధి,ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆకుల పాపయ్య, టిఆర్ఎస్ నాయకులు మార్నేని వెంకన్న, పీవో డబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ ,రాయల విమల టీపీఎఫ్ నాయకులు కిషన్ నాయక్, టిపిటిఎఫ్ నాయకులు మైసా శ్రీనివాస్ ,చుంచు శ్రీశైలం, యుటిఎఫ్ నాయకులు సామా మల్లారెడ్డి, అరుణ శ్రీ జీవిత భాగస్వామి మండల వెంకన్న, ఆమె కూతుర్లు డాక్టర్ ప్రత్యూష, సుశేన,సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు,సనప పొమ్మయ్య,ప్రజాకవి కొమిరే సాకీ,అవయవ దాన సంఘం కన్వీనర్ పరకాల రవీందర్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బామ్సెఫ్ నాయకులు భీమ్లా నాయక్,న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు హళావత్ లింగ్య, గుజ్జు దేవేందర్, శివారపు శ్రీధర్, బట్టు చైతన్య, ఉడుగుల లింగన్న, తుడుం వీరభద్రం, గజ్జి లింగన్న, తిరుపతమ్మ, గూగులోత్ సక్రు, యాసా వెంకట్ నారాయణ, నేతగాని రాకేష్, బూర్కా వెంకటయ్య,కాంగ్రెస్ నాయకులు వజ్జ సారయ్య, అరుణ శ్రీ బంధుమిత్రులు న్యూడెమోక్రసీ శ్రేణులు, ఉద్యమ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# పలువురికి మార్గదర్శకంగా నిలుస్తున్న అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సేవలు



## సర్వసభ్య సమావేశానికి హాజరైన పలువురు అయ్యప్ప ధర్మ ప్రచార సభ ప్రముఖులు

హన్మకొండ, మే 11 ,మేజర్ న్యూస్ (సూర్య): అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఆదివారం అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర వార్షిక సర్వసభ్య సమావేశం హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో ఓ బాంకెట్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జాతీయ ప్రధాన కార్యదర్శి బేతి తిరుమల్ రావు, ఇరు రాష్ట్రాల కన్వీనర్ రాచర్ల రమేష్, సమావేశానికి అధ్యక్షత వహించిన టి.వి. పుల్లం రాజు మాట్లాడుతూ.. శబరిమల వెళ్లే మార్గంలో నారాయణతోడ్ వద్ద అన్నదాన సత్రంలో దేవాలయం తెరిచి ఉన్న ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బేతి తిరుమల్ రావు మాట్లాడుతూ.. త్వరలో మొదటి,రెండవ అంతస్తు భవనము నిర్మిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి దూశెట్టి భాస్కర్ మాట్లాడుతూ... ఈ సంవత్సర కాలంలో 13 జిల్లాల్లో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించామని ఆయా సేవా కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యులకు తెలియజేయగా వారు హర్షం వ్యక్తం చేస్తూ దూశెట్టి భాస్కర్ ను అభినందించారు. కన్వీనర్ రాచర్ల రమేష్ మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు విలాసాగరం వీరస్వామి, రాష్ట్ర కోశాధికారి పోతురాజుల రమేష్, జోనల్ సెక్రెటరీ రవిరాజ్, నగేష్, జాయింట్ సెక్రెటరీ, పీఆర్వో కే సాగర్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బయన సంతోష్ కుమార్, కార్యదర్శి పెరుమాళ్ళ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు జి.పవన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ రమాకాంత్ రెడ్డి, పీఆర్వో బాలరాజు, వాలంటరీ కమాండెంట్ ఏ. అజయ్, ఈసీ మెంబర్ పి. జితేందర్, కొండ శ్రీనివాస్, కే.ప్రమోద్, బి.రాము, బి. బాలాజీ, సీహెచ్ భాస్కర్, జి.నరేందర్, మండల అధ్యక్షులు సంతోష్ తో పాటు వివిధ జిల్లాల అధ్యక్ష ,కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తహసిల్దార్ రమాదేవి.

**రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు.**

**ధాన్యాన్ని మిల్లులకు తరలింపు.**



కొత్త గూడ, మే 11, (మేజర్ న్యూస్ (సూర్య) కొత్త గూడ మండల తహసిల్దార్ రమాదేవి మండలంలోని పి ఎ సి ఎస్, పొగుళ్ల పల్లి, సాదిరెడ్డిపల్లి, గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రమాదేవి అక్కడ ఉన్న రైతులకు,సెంటర్ ఇంచార్జ్ లకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే విషయమై తగు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది. వాతావరణం అనుకూలించడం లేదని ఏ క్షణంలోనైనా వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున ధాన్యం సెంటర్లో కాంటా పెట్టిన బస్తాలను వెంటనే మిల్లులకు చేరే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలం లో 13 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, ఇప్పటివరకు 31,000 క్వింటాల్ల ధాన్యాన్ని మిల్లులకు తరలించినట్లు తహసిల్దార్ రమాదేవి తెలిపారు.

## కొమ్మాల ఆలయంలో లక్ష్మీ నరసింహస్వామి జయంతి ఉత్సవాలు



గీసుగొండ మే 11 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామి జయంతి ఉత్సవములు భక్తిశ్రద్ధలతో వేద మంత్రములతో ఘనంగా జరిగాయి. జయంతి ఉత్సవాలు సందర్భంగా ఆలయంలో సుదర్శన హోమం,108 కలశములతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఈ జయంతి కార్యక్రమంలో ఈవో నాగేశ్వరరావు, ధర్మకర్త శ్రీనివాసాచార్యులు, ప్రధాన పూజారులు రామాచార్యులు ,అర్చకులు ఫణిందర్, విష్ణు,భక్తులు పాల్గొన్నారు. జయంతి సందర్భంగా ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఉకల్ సొసైటీ చైర్మన్ బొమ్మల రమేష్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

# అర్హులైన వారందరికీ ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలి



**బి కే ఎం యు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు**

హనుమకొండ, మే 11, మేజర్ న్యూస్ సూర్య,రాష్ట్రంలో ఆసరా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భర్తలు చనిపోయిన వితంతువులు, ఒంటరి మహిళలు, 57 సంవత్సరాలు నిండిన వృద్ధులు, వికలాంగులు, చేనేత, కల్లుగీత,బీడీకార్మికులు లక్షలాదిమంది ఆసరా పెన్షన్ల కోసం దరఖాస్తులు పెట్టుకొని సంవత్సరాల తరబడి ఆఫీసుల చుట్టూ తిరుగుతూ అధికారుల వద్ద మొరపెట్టుకున్న చెవిటివాని ముందు శంఖం వూదినట్లే ఉందన్నారు. పెన్షన్లు మంజూరి కాక అనేక ఆర్థిక ఇబ్బందులతో వారు పడుతున్న బాధలు చెప్పలేనివి కావన్నారు. పెన్షన్ రాకముందే చాలా ఉంది చనిపోతున్న సంఘటనలు జరుగుతున్నాయి. చేనేత, కల్లుగీత కార్మికులకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తున్న విధంగా మిగతా మత్స్య, రజక,క్షౌర, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, గొర్రెల పెంపకం తదితర చేతి వృత్తుల వారికి ఇస్తామన్న వాగ్దానం ఎప్పుడు అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. వృద్ధాప్య పెన్షన్ 4 వేలకు ,వికలాంగులకు 6 వేలకు పెంచి ఇస్తామన్న వాగ్దానం సంవత్సరంన్నర కావస్తున్న అమలుకు నోచుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శాసనసభ ఎన్నికల ముందు సామాన్య ప్రజలకు,పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో ఎన్నికల వాగ్దానాల అమలు కోసం ప్రజా ఆందోళనలు చేపట్టవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# ఆత్మకూరులో నేడే శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి జాతర





**ఆత్మకూరు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో లక్ష పుష్పాలతో పుష్పాభిషేకం**

ఆత్మకూరు మే 11, మేజర్ న్యూస్ (సూర్య): శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ అనంతరం వేద పండితులు వేదమంత్రోత్సరణలతో రకరకాల లక్ష పుష్పాభిషేకాన్ని, పుష్ప యాగాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో రకరకాల పుష్పాలతో పాటు పండ్లు, పూలమాలలు గజమాలలు తీసుకొని రావడంతో వాటిని అలంకరించి స్వామివారికి విశేష పూజలను నిర్వహించారు. భక్తులందరికీ తీర్థప్రసాదాల వితరణను నిర్వహించారు. నేడే రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి జాతర.. శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు 5వ రోజు ఉదయము పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి విశేష పూజలను, అర్చనలు నిర్వహించిన అనంతరం నాగబెల్లి కార్యక్రమం నిర్వహించి అంగరంగ వైభవంగా జాతరను నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి తెలిపారు. ఈ జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ ప్రధాన అర్చకులు కోరారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు కోరిన కోరికలు తీరడంతో పాటు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు పిల్లలు ఉన్నత చదువులలో రాణిస్తారు అన్నారు. ఈ ఉత్సవాలలో ప్రముఖ భజన మండలి కార్యదర్శి మునుకుంట్ల సతీష్, సొసైటీ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, కిసాన్ రైతు సెల్ మండల కన్వీనర్ రేవూరి జయపాల్ రెడ్డి, వికాస్ తరంగిణి మండల కన్వీనర్ పోలు రాజేష్ కుమార్, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచార మండల కన్వీనర్ నాగబండి శివప్రసాద్, మాజీ సర్పంచి పలకల మంజుల, భారీగా భక్తులు పాల్గొన్నారు



## ఓంకార్ శతజయంతి ఉత్సవాలకు రూ.15 వేలు విరాళం

గీసుగొండ మే 11 మేజర్ న్యూస్ (సూర్య)అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రజా సేవకులు అల్లం బాల కిషోర్ రెడ్డి పంపిన రూ.15 వేలు విరాళాన్ని అల్లం మర్రెడ్డి ఎం.సి.పి.ఐ.యు నాయకులు గోనే కుమారస్వామి,మంద రవిలకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రడం భరత్,శ్రవణ్, తిప్పారపు రవిందర్,బండి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూమాత రైతు సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారిగా పద్మారెడ్డి



స్టేషన్ ఘనపూర్, మే11,మేజర్ న్యూస్(సూర్య):భూమాత రైతు సంక్షేమ సంఘం జనగామ జిల్లా కోశాధికారిగా స్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్ పల్లి గ్రామానికి చెందిన దుంపల పద్మారెడ్డి నియమితుల య్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ సమ్మయ్య యాదవ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు చెవుల యాదగిరి నియామక పత్రాన్ని పద్మారెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా పద్మారెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలు తీర్చడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.తనమీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షునికి,జిల్లా అధ్యక్షునికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గీసుగొండ మే 11 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ఎలుకుర్తి హవేలీ జిల్లా పరిషత్ పాఠశాలలో 1988- 89 బ్యాచ్కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆనాటి గురువులను సత్కరించారు.36 ఏళ్ల క్రితం పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటు ఒకరికొకరు పలకరించుకున్నారు.ఈ కార్యక్రమంలో కొత్త రఘుపతి రెడ్డి, ఐలోని జైపాల్ రెడ్డి,చొక్కాం శ్రీనివాస్,డాక్టర్ బోడకుంట్ల ప్రభాకర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రమేష్ ,రామానుజన్ రామచందర్,శంకర్ ,చంద్రకళ భారతి ,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భాదిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి సీతక్క

### బాధిత కుటుంబాలకు సీతక్క ఓదార్పు

ములుగు, సూర్యప్రతినిధి మే 11 (మేజర్ న్యూస్): జిల్లాలోని పలు గ్రామాల్లో ఆదివారం మంత్రి సీతక్క సుడిగాలి పర్యటన చేపట్టి పలువురు బాధిత కుటుంబాల్ని పరామర్శించారు. ములుగు మండలం పందికుంట (భూపాల్ నగర్) కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండ యాదగిరి తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల కోమల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ములుగు మండలం కొత్తూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రావు తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని మంత్రి సీతక్క పరామర్శించారు.ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## కల్లాల నుంచి కదలని వడ్లు

### 20 రోజులుగా నిర్లక్ష్యం వహిస్తున్న రైస్ మిల్లులయజమానులు

### సీపీఎం మండలకార్యదర్శి సాదం రమేష్



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్) మే11, మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం కృష్ణాజి గూడెం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలోని వడ్లు మిల్లులు యాజమాన్యం నిర్లక్ష్యంతో గత 20 రోజులుగా తూకం వేయకుండా ఉన్నాయని సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేష్ ఆరోపించారు.ఆదివారం రమేష్ మాట్లాడుతూ చిల్పూర్ మండలా లోని వివిధ గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రలలో ఎక్కడివి అక్కడే వడ్లు కాంటాలు వేయకుండా రైస్ మిల్లుల యాజమాన్యం నిర్లక్ష్యంతో ఉన్నారని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలకు లారీలు రాక మిల్లులకు వెళ్లిన లారీలలోని ధాన్యం బస్తాలు దించుకోకుండా రైస్ మిల్లుల యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గత 20 రోజులుగా వర్షాలు పడుతుంటే రైతులు అనేక ఇబ్బంది పడుకుంటూ కాలం వెళ్ళదిస్తున్నారని పేర్కొన్నారు. కావున జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రైస్ మిల్లులలో ధాన్యం బస్తాలు తొందరగా దింపేవిధంగా చూడాలని లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని అన్నారు.



## కుంకుమ పూజ జరిపిన ఆర్యవైశ్య మహిళలు

జఫర్ గడ్, మే 11 మేజర్ న్యూస్ సూర్య:మహిళలు జరుపుకునే ప్రీతికరమైన పూజలలో ఒకటైన కుంకుమ పూజను ఆర్యవైశ్య మహిళలు ఆదివారం పెద్ద ఎత్తున జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘంలో వారి కులదైవమైనవాసవి మాత సన్నిధానంలో ఆదివారం పెద్దఎత్తున పీఠం పౌరోహితులు అనీల్ నేతృత్వములో మహిళలుకుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో చేయడం జరిగింది.ఇట్టి పూజా కార్యక్రమం ముందు మనదేశం, పాకిస్థాన్ మధ్య యుద్ధం జరుగకుండా చూడాలని కోరుతూ వాసవీ అమ్మవారిని మొక్కుకున్మారు. అనంతరం మహిళలు తాము పసుపు కుంకుమలతో సౌభాగ్యంగా ఉండాలని,దేశం పాడి పంటలతో పచ్చగా ఉండాలనికోరుకుంటూ జరుపుకునే పూజలలో పసుపు-కుంకుమ పూజ ముఖ్యమైనదని పౌరోహితులు అనిల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు,వైశ్య సంఘం అద్యక్ష ప్రధాన కార్యదర్శులు అంచూరి యుగందర్ , దాంశెట్టి సోమేశ్వర్ ఇమ్మడి అశోక్, రేపూరి రమేష్ బజ్జూరి మణికాంత్ ,బోనగిరి శ్రవణ్ కుమార్ ,గందె మురళీ, దొడ్డ రమేష్ , గందె సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్వేతార్కలో ఘనంగా నరసింహ స్వామి జయంతి

## పంచామృత పానకాభిషేకాలు

వరంగల్ లీగల్: మే 11 మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ ప్రాంగణంలో నెలకొన్న ప్రహల్లాద నరసింహ స్వామి వారికి నృసింహ జయంతి వేడుకలు ఆదివారం సర్వాంగ సుందరంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి మంగళస్నానం, పంచామృత పంచవర్ణ పానకఅభిషేకం, పాలాభిషేక సహస్ర ధార, ఏకధారాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం అలంకరణ హారతి, నరసింహ స్వామి వారి మూలమంత్ర హవన కార్యక్రమం యాగశాల యందు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ స్వామివారి తీర్థ ప్రసాద వితరణ, అన్నపూర్ణ భవన్లో అన్నదానాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ,దేవాలయ నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ, అర్చకులు రోహిత్ శర్మ ,హరికృష్ణ స్వామి, మనోజ్ త్రిపాటి, ఆనంద్ కుమార్త్రిపాటి, మేనేజర్ లక్క రవి, పిఆర్ఓ మనీ, గంటా శ్రీనివాసరావు, పద్మ ,రమేష్ ,లక్క సాత్విక్, లక్ష్మిశీనమ్మ, వెంకట సాయి తేజ ,అరుణాదేవి, సుప్రజ, పాక పవన్ కుమార్,



తుమ్మ శ్రీనివాస్, సాయిరాం పలువురు భక్తులు పాల్గొన్నారు.







## గిరిప్రదక్షిణ కు రోడ్డు సౌకర్యం కల్పించాలి

### పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి

జఫర్ గడ్, మే 11 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో రెండవ యాదగిరి గుట్టగా పేరొందిన వేల్పుగొండ వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి గుట్ట చుట్టూ ప్రతినెల స్వాతి నక్షత్రం రోజున గిరి ప్రదక్షణ ను భక్తులు చేపట్టారు. గిరిచుట్టూ భక్తుల గిరిప్రదక్షిణ చేసే భక్తుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతుండడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ గుట్ట చుట్టూ గిరి ప్రదక్షణకు వీలుగా రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.గత ఏడాది కాలంగాప్రతి నెల స్వాతి నక్షత్రం రోజున భక్తులు మొదటగా జఫర్ గడ్ గుట్ట కింద గల రామాలయంలో భక్తులు ప్రార్ధనలు జరిపిన అనంతరం పాతూరు మీదుగా గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ చేస్తున్నారు.మార్గ మధ్యంలో వేల్పుల కాలంలో నిర్మించబడిన విష్ణు ఆలయం,శివాలయంను,హన్మాన్ విగ్రహాన్ని సందర్శించుకొని తిరిగీ రామాలయంకు చేరుకుంటారు.వరంగల్ ,కరీంనగర్ ,హైదరాబాద్ తదితర ప్రాంతాలనుండి భక్తులు గిరిప్రదక్షిణకు వస్తున్నారు.ఇక్కడ గిరిప్రదక్షిణ చేస్తే.. కోరికలు నెరవేరుతాయని భక్తులు ఈ సందర్భంగా పేర్కొంటున్నారు. జఫర్గడ్ వేల్కొండ లక్ష్మీనరసింహ ఆలయాన్ని అభివృద్ధి చేసి పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దాలని భక్తులు గ్రామస్తులు మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆదివారం రోజున 100 మంది భక్తులు గిరిప్రదక్షిణ చేయడం జరిగింది. భక్తులకు అన్నదానం :- జఫర్ గడ్ ఉన్నతపాఠశాలలో1980-1981 చెందినపదవ తరగతి బ్యాచ్ విద్యార్థులైన గిరిప్రదక్షిణ చేసిన భక్తులకు రామాలయం వద్ద అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి



## యూవైఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్

### మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ

మల్హార్, మే 11 మేజర్ న్యూస్ సూర్య : భారత మార్క్సిస్టు కమ్యూనిస్ట్ పార్టీ ఎంసిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయ వంతం చేయాలని యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా మల్హర్రావు మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో ఎంసిపిఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎంసిపిఐ రాష్ట్ర కమిటి సభ్యులు అక్కల బాపు యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఒక వైపు నిరుద్యోగం పెరుగుతుందని ప్రభుత్వ రంగ సంస్థలు మూతలు పడుతున్నాయని అన్నారు. ఇది ఇలా ఉండగా ఇంకొక వైపు మతం పేరిట ఉగ్రవాదం ఎదుగుతు అరాచకాలు చేస్తున్నారని అందులో భాగంగానే పహేల్గం లో 26 మంది పర్యాటకులను ఉగ్ర వాదులు చంపడంతో ఇప్పుడు పాకిస్థాన్ కు మన దేశంతో యుద్ధం కొనసాగుతుందని ఉగ్ర వాదాన్ని పెంచే ఏ మతతత్వ వాధనైన ఎంసిపిఐ, యూవైఎఫ్ఐలు గట్టిగా వ్యతిరేకిస్తాయని అన్నారు. మతతత్వ ఉన్మాదంను రూపుమాపడానికి అందరూ కృషి చేయాలని ఇంకా కార్మిక హక్కుల కోసం మే20న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయలని వరంగల్ లో మే 26,27,28 తేదీల్లో జరిగే భారత మార్క్సిస్టు కమ్యూనిస్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలకు అందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎడ్ల రామయ్య, గొట్టం ఎల్లయ్య, గుంటి బాపు, దయ్యం పోచయ్య, జంగ సత్యనారాయణ, తోట రాజయ్య, ఎండీ సయ్యద్, అంగోశిలా నాయక్, గుంటీ నాగరాజు, టేకు ఎల్లయ్య, గుంటి లక్ష్మయ్య, చేద నారాయణ, గొట్టం లక్ష్మినారాయణ, కాలేని రాజమణి పాల్గొన్నారు.

## సింగరేణి సిఎండి ని కలిసిన పరుశురాం పల్లి గ్రామస్థులు

### గ్రామాన్ని తరలించి పునరావాసం కల్పించాలని వినతి



గణపురం,రూరల్ మే 11మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి సింగరేణి స్కిల్ డెవలప్ కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా సింగరేణి సి ఎం డి బలరాం నాయక్ ను ఆదివారం పరుశురాం పల్లి గ్రామస్థులు కలిసి వినతి పత్రం అందజేశారు. గణపురం పరుశురాంపల్లి గ్రామానికి అనుకుని ఉన్న సింగరేణి ఓసి త్రీ వల్ల ఎదుర్కొనే సమస్యలను ఈ సందర్భంగా వివరించారు. 2002,03 సంవత్సరం అండర్ గ్రౌండ్ ద్వారా బొగ్గు సేకరించడం కోసం పరశురాంపల్లి గ్రామ పరిధిలో సింగరేణి ప్రారంభమైందని ఆ సమయంలో గ్రామానికి పునరావాసం బాధితులకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని అన్నారని. క్రమక్రమంగా మా గ్రామంలో వ్యవసాయ భూమిని నేటి వరకు 99 శాతం వరకు పరిహారాన్ని అందించిందని సింగరేణి సంస్థ ఓసి 3 ప్రాజెక్టు కోసం స్వాధీనం చేసుకున్నారన్నారు. ఓసి త్రీ వల్ల బ్లాస్టింగ్ దుమ్ము దూళితో పరశురాంపల్లి గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే గ్రామాన్ని తరలించాలని సీఎండీకి విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన సీఎం డి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

